


బుధవారం 22-4-2026 పేజీలు : 8

మెదక్ ఏప్రిల్ 21:
పల్లెల్లో మళ్లీ ఎన్నికల వాతావరణం మొదలుకానుంది. ఇప్పటికే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించిన ప్రభుత్వం పరిషత్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. గత డిసెంబరులో గ్రామపంచాయతీ, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు పూర్తి కాగా తాజాగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న మండల, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. మండల, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పంచాయతీలు, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జాబితాలో లోటుపాట్లు ఉంటే 23లోగా నివేదిక ఇచ్చి, ఆ తర్వాత ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.




# పరిషత్ ఎన్నికలకు కసరత్తు

- ఓటరు జాబితా తయారీ పనిలో అధికారులు - ఈనెల 23లోగా జాబితా సిద్ధం

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

- తెలంగాణ రాష్ట్ర జన గణన డైరెక్టర్ భారతి హోలీకెరీ

మెదక్ (ప్రతినిధి) ప్రజాజ్యోతి ఏప్రిల్ 21 :
జనగణన - 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జనగణ డైరెక్టర్ భారతి హోలీకెరీ అన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జనగణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరే టర్లకు జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ...

మిగతా 6లో...





## రైతులుసేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి

6 లో..

- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

# సంగారెడ్డి జిల్లా డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్‌గా డా. అరవింద్ సాయి నియామకం


ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ :
గాంధీ భవన్‌లో డాక్టర్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ డా. యం. రాజీవ్ చేతుల మీదుగా డా. అరవింద్ సాయి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా ఆరోగ్యం కోసం తన వంతు కృషి చేయాలని మంత్రి డా. అరవింద్ సాయికి సూచించారు. ఈ సందర్భంగా డా. అరవింద్ సాయి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి, అలాగే టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు



అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## జహీరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భావన ఋషి జయంతి వేడుకలు

జహీరాబాద్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి న్యూస్):
పద్మశాలి వంశ మూల పురుషుడు, సాక్షాత్తు శ్రీమన్నారాయణ అంశగా కొలువబడే శ్రీ భావనా ఋషి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జహీరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక మార్కండేశ్వర మందిరంలో భావనా ఋషి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వస్త్ర ప్రదాత, పద్మశాలీల ఆరాధ్య దైవమైన భద్రావతి భావనా ఋషి జన్మదినశీ పురస్క రించుకొని శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో పండాల్ కృష్ణ సుప్రియ దంపతులద్వారా వేద పండితులైన శ్రీ వేణు




భట్ గారి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ రుద్రాభిషేక కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధన్ , ప్రధాన కార్యదర్శి పద్మ రమేష్ బాబు,కోశాధికారి రంగా అరుణ్ కుమార్, సంఘం సభ్యులు కనుకుంట్ల నర్సింహులు , పండాల ప్రభు,దోమల పండరి, గద్దె వెంకటేశం, సగ్గశీ విజయ్ కుమార్, గడ్డం పాండు, కొంశెట్టి పల్లి లక్ష్మణ్, సగ్గశీ చంద్రశేఖర్ పశీడాల ప్రభు, దారా మధు, ఎన్నంరఘు, గూడ జగన్ లతో పాటు కుల బాంధవులు పద్మశాలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు పద్మశాలి సంఘం తీర్థ ప్రసాదాలను వితరణ చేసింది.

## మున్సిపల్ వర్కర్స్ పెండింగ్ పిఎఫ్, ఈఎస్ ఐ వెంటనే జమచేయాలి

- ఎండల నేపథ్యంలో ఒక్క పూట పని చేయించాలి
- కార్మికులకు సబ్బులు, నూనెలు, యూని ఫామ్, సేఫ్టీ సౌకర్యాలు కల్పించాలి
- మున్సిపల్ ముందు సీఐటీయూ ఆధ్వర్యం లో ధర్నా, కమిషనర్ కి వినతి
- వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తాం-మున్సిపల్ కమిషనర్




జహీరాబాద్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి న్యూస్):
మున్సిపల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికు లకు పెండింగ్ లో ఉన్న పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమ చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు మున్సిపల్ ముందు సీఐటియూ ఆధ్వర్యంలో ధర్నా చేసి కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న పిఎఫ్, ఈఎస్ ఐ చెల్లించాలని ప్రతినెలా వేతనాలకే ఇబ్బంది అవుతుందని ఈ నెల చెల్లిస్తాం ఆనెల చెల్లిస్తాం అంటూ అధికారులు కాలయాపన చేయడమే తప్ప డబ్బులు చెల్లించడం లేదని తక్షణమే ఈ డబ్బులను చెల్లించాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని అవసరమైతే సమ్మెకు దిగుతామని అన్నారు. పిఎఫ్,వంఐ పెండింగ్లో ఉండటం మూలంగా కార్మికుల పెద్ద ఎత్తున ఇబ్బంది లకు గురవుతున్నారని, మనోవేదన గురవు తున్నారని తక్షణమే ఈ సమస్య పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికులకు రావాల్సిన సబులు నూనెలు యూనిఫామ్ షూస్ తదితర సౌకర్యాలు కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ఎండలు మండుతున్న తరుణంలో ఒక్క పూట డ్యూటీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేశ్వర్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) నాయకులు సంజీవ్, యశోదమ్మ విఠల్ లక్ష్మి, పున్నెమ్మ నాగమ్మ తదితరులు ఉన్నారు.

## బీహెచ్‌ఈఎల్ భూ వివాదాలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరిక

రామచంద్రాపురం: రామచంద్రాపురం (=ఆ పురం) పరిధిలోని బీహెచ్‌ఈఎల్ భూములకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివాదాలపై పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న అభివృద్ధి పనులకు బీహెచ్‌ఈఎల్ యాజమాన్యం అడ్డుతగలడం సరికాదని



ఆయన స్పష్టం చేశారు. స్థానికుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న బీరప్ప దేవాలయ పునర్నిర్మాణ పనులకు ఆటంకాలు కలిగించవద్దని సూచించారు. రాయసముద్రం చెరువు సుందరీకరణ: పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రాయసముద్రం చెరువు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయనివ్వాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటికల వినియోగం: స్థానిక ప్రజలకు అవసరమైన స్మశాన వాటికల వినియోగంపై ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు.

## ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 21: సంగారెడ్డి జిల్లా గ్లోబల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ కంపెనీ ఉద్యోగాల నియామక యూనిట్ ఆధ్వర్యంలో జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ జాబ్ డ్రైవ్ ద్వారా ఐటీ ఁ ఐటీఈఎస్, తయారీ యూనిట్లు, బ్యాంకింగ్ రంగం, పారిశ్రామిక రంగాల్లో వాయిస్ మరియు




నాన్-వాయిస్ ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు తెలిపారు. 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులకు మేనేజర్, సూపర్వైజర్, మెషిన్ ఆపరేటర్, హెల్పర్ వంటి విభిన్న పదవుల్లో అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి నుండి డిగ్రీ వరకు అర్హత కలిగిన అభ్యర్థులకు నెలకు రూ. 15,000 నుండి రూ. 20,000 వరకు వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీన నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలో పాల్గొనాలని కోరారు.

## సెన్సెస్ ట్రైనింగ్ సమయాన్ని మార్చాలని సబ్ కలెక్టర్ కు వినతి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:
అధిక వేడిమి నేపథ్యంలో సెన్సస్ ట్రైనింగ్ క్లాసులను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించాలని యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె. అశోక్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి టీఎస్ యూటీఫ్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలల చివరి పని దినం మరియు పేరెంట్, టీచర్స్ మీటింగ్ ఉండటంతో, ఆ రోజున నిర్వహించాల్సిన సెన్సెస్ ట్రైనింగ్ క్లాసులను వాయిదా వేసి ఏప్రిల్ 24వ తేదీ నుండి రెండో విడత ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కార్యదర్శి కె. హరిసింగ్, అలాగే మండల నాయకత్వం శ్రీరామ్ నాయక్, దేవదానం, కాశీరాం, భూమయ్య గోవింద్, తుకారాం, నెహ్రూ, వసీం, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో తాత్కాలిక కండక్టర్ల నియామకం

### - ఆసక్తి గల అభ్యర్థులకు ఆహ్వానం




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:** ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో తాత్కాలిక కండక్టర్లను నియమిస్తున్నట్లు నారాయణఖేడ్ డీఎం సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..నారాయణఖేడ్ డిపో పరిధిలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కండక్టర్లు ఈ నెల 22వ తేదీ నుండి సమ్మెకు వెళ్లనున్న నేపథ్యంలో, సాధారణ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను కొనసాగించేందుకు తగిన చర్యలు చేపట్టబడుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలో తాత్కాలికంగా కండక్టర్ విధులు నిర్వహించడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ పదవ తరగతి మెమోతో 22వ తేదీ ఉదయం 9 గంటలకు నారాయణఖేడ్ డిపోకు హాజరై సంప్రదించాలని కోరారు.

## వేదాంత వైభవం ఆదిశంకరాచార్య

### - దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు

### - ఘనంగా శంకరాచార్య జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి న్యూస్):** ప్రపంచానికి అద్వైత వేదాంతాన్ని బోధించి, "బ్రహ్మ సత్యం జగత్ మిథ్య" అనే మహా వాక్యంతో ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేసిన జగద్గురు ఆదిశంకరాచార్యులు హిందూ ధర్మ పరిరక్షణకు మార్గదర్శకుడని సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ అన్నారు. మంగళవారం శంకరా చార్య జయంతి సందర్భంగా దత్తగిరి ఆశ్రమం లోని ఆలయంలో గల అద్దాల మండపంలో ప్రతిష్ఠితమైన ఆదిశంకరాచార్యుల విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శంకరాచార్యులు ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతం ద్వారా ప్రతి మనిషి తనలోనే పరమాత్మ స్వరూపాన్ని దర్శించగలడని, ఆత్మజ్ఞానం ద్వారానే మోక్ష మార్గం లభిస్తుందని అవధూత గిరి మహారాజ్ వివరించారు. ఈ సందర్భంగా తెలుగురాష్ట్రాల మహా మండలేశ్వర్ శ్రీ సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్ మాట్లాడుతూ.. శంకరాచార్యుల బోధనలు నేటి యువతకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ధర్మబద్ధమైన జీవనానికి ప్రేరణనిస్తాయని తెలిపారు. "భజగోవిందం" వంటి గ్రంథాల ద్వారా భక్తి, జ్ఞానం రెండింటినీ సమన్వయం చేసి సమాజానికి సరైన మార్గాన్ని చూపారని అన్నారు. వేద పాఠశాల విద్యార్థుల మంత్రోచ్చారణలు, పూజా కార్యక్రమాలతో ఆశ్రమం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్ పాటిల్, బి. కృష్ణ, బోయిని ఎల్లన్న, తుకారాం, గణేష్ స్వామి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మామిడి తోట పై శిక్షణ అవగాహన సదస్సు

### - జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సోమేశ్వరరావు

**జహీరాబాద్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి న్యూస్):** మంగళవారం జహీరాబాద్ మండలంలోని హోతి (బి) గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మామిడి తోటపై శిక్షణ మరియు అవగాహన సదస్సు విజయ వంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమా నికి జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీలు, మామిడి తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫ్రూట్ కవర్ వినియోగం, హార్వెస్టింగ్ సమయంలో పాటించాల్సిన పద్ధతులు, ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై రైతులకు వివరంగా తెలియజేశారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ సాగు గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉద్యాన అధికారి పండరి, డివిజన్ వ్యవసాయ అధికారి బిక్షపతి హెచ్ ఇఓ విట్టల్, హోతి బి గ్రామ సర్పంచ్ మచందర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కేవీకే నుండి డా.వరప్రసాద్



మరియు డా.శైలజ, రైతులు మల్లేష్ అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి తోటలో పాటించాల్సిన సరైన నిర్వహణ పద్ధతులపై రైతులకు ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరిగింది.

## సరస్వతీ దేవి మందిరం నందు శంకరా చార్యుల జయంతి ఉత్సవాలు

**జహీరాబాద్, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి న్యూస్):** శ్రీ మాత్రే నమః శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆది శంకరా చార్యుల జయంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ స్థానిక దత్తగిరి కాలనీలో గల శ్రీ సరస్వతీ దేవి మందిరం నందు శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి మరియు శంకరా చార్యుల పూజాదికాలు నిర్వహించి సుమారు 100 మంది మహిళలచే శంకరాచార్యుల అష్టోత్తర శతనామావళితో ప్రారంభించి శంకరాచార్యుల స్తోత్ర పారాయణాలు సౌందర్యలహరి శివానందలహరి తోటకాష్టకం గణేశ పంచరత్న స్తోత్రం గురువాష్టకం తదితర శంకర స్తోత్రాలన్నింటిని



పారాయణం చేసినారు. తదుపరి అనంతరం మహా ప్రసాదం అన్నదానాన్ని కూడా నిర్వహించరు.

## ఫార్మసిటికల్ పరిశోధనలో ముని శిరీషకు పీ హెచ్ డీ

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీకి చెందిన పరిశోధక విద్యార్థిని సుంకర ముని శిరీష ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టరేట్ పట్టా సాధించారు. "సంభావ్య మధుమేహ నిరోధక కారకాలుగా ఎన్–హెటెరోసైక్లిక్ సమ్మేళనాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ సంబంధిత మూల్యాంకనం" అనే అంశంపై ఆమె విస్తృత పరిశోధన నిర్వహించి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బేడ దుర్గాప్రసాద్ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. డాక్టర్ ముని శిరీష పరిశోధన ముఖ్యంగా టైప్–2 డయాబెటిస్ మెల్లిటస్ (టీ2డీఎం) నియంత్రణకు కొత్త చికిత్సా మార్గాలను కనుగొనడంపై దృష్టి సారించింది. ఆధునిక మెడిసినల్ కెమిస్ట్రీ సూత్రాలు, గ్రీన్ సింథసిస్ విధానాలను వినియోగించి, భోజనం అనంతరం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ప్రభావితం చేసే కీలక ఎంజైమ్‌లపై ప్రభావవంతమైన నిరోధక చర్య చూపగల హెటెరోసైక్లిక్ సమ్మేళనాలను ఆమె గుర్తించారు.



ఈ సమ్మేళనాల్లో కొన్ని, ప్రస్తుతంలో వినియోగంలో ఉన్న అకార్బోస్ వంటి ప్రామాణిక ఔషధాలకు సమానమైన ప్రభావాన్ని ప్రదర్శించడం విశేషంగా పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్‌లో మధుమేహ నివారణకు మరింత సురక్షితమైన, సమర్థవంతమైన ఔషధాల అభివృద్ధికి దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు ఇవి కాకుండా ప్రీ–క్లినికల్ మరియు క్లినికల్ పరిశోధనలకు ఇది బలమైన పునాదిని ఏర్పరుస్తుందని తెలిపారు. ముని శిరీష సాధించిన ప్రతిష్ఠాత్మక విజయంపై గీతం విశ్వవిద్యాలయం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ తదితరులు అభినందనలు తెలిపారు. పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ప్రశంసించారు. ఆమె సాధన విశ్వవిద్యాలయానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని వారు పేర్కొన్నారు.

## ఈ నెల 26 నుండి తుర్కపల్లి భూ లక్ష్మి మాత జాతర ప్రారంభం

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:** నారాయణఖేడ్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో శ్రీ భూ లక్ష్మి మాత జాతర ఈ నెల 26వ తేదీ నుండి ఘనంగా ప్రారంభం కానుందని ఆలయ కమిటీ చైర్మన్, రిటైర్డ్ సివిల్ సర్జన్ డాక్టర్ బోయిని విట్టల్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు నైవేద్యం, సాయంత్రం 4 గంటలకు బండ్ల ఊరేగింపు, రాత్రి 9 గంటలకు బోనాలు నిర్వహించబడతాయని, 27వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు పాచి బద్ల



ఊరేగింపు, 9 గంటలకు అన్నదాన కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటలకు కుస్తీ పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్కారెడ్డి ప్రతాప్ రెడ్డి, ఉపసర్పంచ్ లలిత దుర్గాగౌడ్, ఆలయ పూజారులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో మన జాగ్రత్తే మన రక్షణ

**- దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తత అవసరం- కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి**

**కొండాపూర్ ప్రజా జ్యోతి:**




వేసవి కాలంలో పాఠశాలల సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో దొంగతనాల అవకాశాలు పెరిగే ప్రమాదం ఉందని కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి మంగళవారం ఓ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కాలంలో ప్రజలు పెళ్లిళ్లు, పర్యటనలు, కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లడం ఎక్కువగా జరుగుతుందని తెలిపారు. ఈ పరిస్థితిని దొంగలు తమకు అనుకూలంగా మార్చుకునే అవకాశముందని పేర్కొన్నారు.కాబట్టి ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలని ఒక ప్రకటనలో సూచించారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద నష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దొంగతనాల నివారణ కోసం ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు ఎస్ ఐ చేశారు.ఇంటి బయట లేదా దాబాలపై నిద్రించే వారు మెడలో ధరించే బంగారు ఆభరణాలపై ప్రత్యేక జాగ్రత్త వహించాలి. ఇంట్లో అధిక మొత్తంలో బంగారం, నగదు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిదని సూచించారు. బస్సుల్లో ప్రయాణించే సమయంలో తమ సామాను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులు ఇచ్చే ఆహారం, పానీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని హెచ్చరించారు.ఊరికి వెళు తున్నప్పుడు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా భద్రంగా దాచుకోవాలి. బీరువా తాళాలు బయట కనిపించే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఇంటి తలుపులకు నాణ్యమైన తాళాలు ఉపయోగించడం, తాళం బయటకు కనిపించకుండా చూసుకోవడం అవసరం.ఇంటి ముందు చెప్పులు ఉంచడం, లైట్లు ఆన్‌లో ఉంచడం ద్వారా ఇంట్లో ఎవరైనా ఉన్నట్టు భావన కలిగించవచ్చని తెలిపారు. పేపర్ బాయ్, పాలు వేసే వారికి ముందుగానే సమాచారం ఇవ్వాలని సూచించారు. విశ్వసనీయమైన వాచ్‌మెన్‌లను మాత్రమే నియమించుకోవాలని పేర్కొన్నారు.ఊరికి వెళ్లే ముందు స్థానిక పోలీస్ స్టేషన్‌కు, అలాగే నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వడం మంచిదని తెలిపారు. తరచుగా ఇంటి పరిస్థితిని పొరుగువారితో తెలుసుకోవడం కూడా భద్రతకు దోహదం చేస్తుంది.సోషల్ మీడియాలో బయటకు వెళ్తున్న విషయాలను పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను పెంచుకోవచ్చని, వాటి డి వి ఆర్ లను రహస్య ప్రదేశాల్లో ఉంచి మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.బయట తిరుగుతున్నప్పుడు లేదా ముగ్గులు వేస్తున్నప్పుడు మెడలోని ఆభరణాలను జాగ్రత్తగా కవర్ చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే దొంగతనాలను సమర్థంగా అరికట్టడం సాధ్యమవుతుందని ఎస్ఐ సోమేశ్వరి స్పష్టం చేశారు.

# ఉపాధి కూలీల జోలికి వస్తే మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

**-ఫోటో క్యాప్చర్ ను రద్దు చేయాలి- ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా**

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం నర్సిములు**

**కొండాపూర్ ప్రజా జ్యోతి:**



గతంలో 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వామపక్షాల బలముతో కేంద్ర బిజెపి ప్రభుత్వం కొన్ని చెరతులతో ఉపాధి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు పేద కూలీలకు గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపయోగపడుతున్నటువంటి పనిని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము అట్టి పనిని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని కావున ఉపాధిని గతంలో విధంగానే పాత పద్ధతిలోనే కొనసాగించాలి ప్రతికూలికి 800 రూపాయలు ఇవ్వాలి ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలి. పని జరిగిన చోట ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల జీవిత బీమా మెడికల్ కిట్లు, పనిముట్లు ఇవ్వాలని అన్నారు. ఉపాధి కూలీల జోలికి వస్తే కేంద్ర ప్రభుత్వం గద్దె దించడం ఖాయమన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి – రామ్ జీ స్కీమ్ ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందాని మండిపడ్డారు. 14 వారాల కూలీ డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే విబి జీ రామ్ జీ చట్టంనీ రద్దు చేయాలని కోరారు.రోజుకు ఉపాధి కూలీలకు రూ 800 పెంచాలని డిమాండ్ చేశారు, ఫోటో క్యాప్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కార్పొరేట్ అనుకూల తిరుగుబాటు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు,శారద, లక్ష్మి, యాదమ్మ,ఎసమ్మ, సువర్ణ, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షణ ప్రకృతి రక్షణ నీటి నీ పొదుపుగా వాడడం ప్రతి ఒక్కరి బాధ్యత' శివయోగి అంబికా స్వామి



**కల్హేర్. 21.ఏప్రిల్. ప్రజా జ్యోతి:**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని మార్డి గ్రామంలో జరుగుతున్న అఖండ హరినామ సప్తహాలో దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సర్వేశ్వర శివయోగి అంబికా స్వామీజీ పాల్గొని ప్రసంగించారు. గోమాతను పూజించడం మన సంస్కృతిలో భాగమని, ప్రతి ఒక్కరూ గోవులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. గోవధను తక్షణమే ఆపివేయాలని, గోసంరక్షణే ధర్మ రక్షణ అని పేర్కొన్నారు. అలాగే ప్రకృతిని మరియు చెట్ల పెంపకాన్ని విరివిగా పెంచాలని వచ్చి భావితరాలకు మంచి గాలి పరిశుద్ధమైన నీరు అందించాలంటే కచ్చితంగా ప్రకృతిని కాపాడాలి. ప్రకృతిని కాపాడి తేనే ప్రకృతిలో ఉన్న ప్రతి వస్తువు ప్రతి ప్రాణి సంరక్షబడతాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేశారు.

# పటాన్ చెరు అభివృద్ధికి సహకరించండి

**- మంత్రి ని కలిసి విజ్ఞప్తి చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్**



**పటాన్‌చెరు/ప్రజాజ్యోతి:**

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరాన్ని వివరించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను వివరంగా చర్చించారు.ప్రజల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని సమగ్ర అభివృద్ధి చేపట్టాల్సిన అవసరం ఉందని కాట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవాల్సిన సమస్యలు ఉన్నాయని, వాటిపై ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు.ఈ అంశాలపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పటాన్‌చెరు అభివృద్ధికి అవసరమైన చర్యలను దశలవారీగా చేపడతామని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు.ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాట శ్రీనివాస్ గారు తెలిపారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హాజరయ్యారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన నాయకుడు కాదని దేశమంతటికీ గర్వకారణం అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని, ఆయన ఆశయాలను అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్య, ఐక్యత, హక్కుల సాధనపై యువత దృష్టి పెట్టాలని అన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకయ్య మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు అమూల్యమైనవి అని రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే నేడు సమానత్వం సాధ్యమైందన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కమిషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, మేధావులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలంపాట

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:** వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ ఎక్సైజ్ సిఐ రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు 23 అనగా గురువారం నాడు ఖేడ్ లోని ఎక్సైజ్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈయొక్క వేలంపాటలో హోండా యాక్టివ రూ,75,500, హోండా షైన్ రూ. 50 వేలు, బజాజ్ పల్సర్ రూ.7,500 ధర నిర్ణయించినట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనాలి అనుకునేవారు 25 శాతం దరావత్తు ముందుగానే చెల్లించాలి అన్నారు. ఆసక్తి గలవారు గురువారం నాడు వేలంపాటకు ముందుగానే వచ్చి పేర్లు నమోదు చేయించుకోగలరు అన్నారు.



## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు

**తెలియజేసిన ఎర్రోళ్ల రవి**



**కొండాపూర్ ప్రజా జ్యోతిః**

సంగారెడ్డి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి పార్టీ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.

## తెర్పోల్ 2వ అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ కార్యక్రమం



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని తెర్పోల్ గ్రామ రెండవ అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు.అంగన్వాడి టీచర్ మంజుల మాట్లాడుతూ పిల్లలు తల్లివడిలో నుంచి నేరుగా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టిక ఆహారము తో పాటు విద్య బుద్ధులు ఆట పాటలు ఆరోగ్య సేవలు మంచి నైపుణ్యం గల క్రమశిక్షణ చిన్న మెదడుపై ఒత్తిడి పడకుండా విశ్రాంతిని కూడా పొందుతారని తెలియపరిచారు. ఉప సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ "అంగన్వాడి-అమ్మ ఒడి" ప్రైవేట్ పాఠశాల వద్దు అంగన్వాడే ముద్దు గ్రామ ప్రజలు అందరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని తెలియపరిచారు తల్లిదండ్రులు మహిళలు అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవలను గుర్తించి ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల, ఆయా పుష్పలత, గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

## జమదగ్ని రేణుక ఎల్లమ్మ, తల్లి వార్షికోత్సవం

## సామూహిక కుంకుమార్చన. కన్నుల పండగ అమ్మవారి శోభాయాత్ర

**కల్హే ర్. 21.ఏప్రిల్. ప్రజా జ్యోతిః**



కల్హేర్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రామానికి చెందిన ముత్తైదువుల మహిళలు సామూహిక కుంకుమార్చన చేపట్టారు. స్థానిక వేద బ్రాహ్మణులు వైదిక సాంప్రదాయ ప్రకారంగా సామూహిక అష్టోత్తర కుంకుమార్చన, అమ్మవారికి అభిషేకం అలంకరణ చేశారు. మంగళవారం సాయంత్రం అమ్మవారికి మధ్య భాజా భజంత్రీల మధ్య. జోగినీలు పోతరాజుల డప్పు విన్యాసాలు నృత్యాలు చేసుకుంటూ గ్రామ నడిబొడ్డున ఉన్న గౌడ కుల పెద్ద ఇంటి నుంచి ఊరేగింపుగా వీధుల గుండా చిన్న పెద్ద ముసలి ముతక తేడా లేకుండా డాన్సులు నృత్యాలు రకరకాల భక్తి పాటలతో అమ్మ రేణుక ఎల్లమ్మ సల్లగా చూడమ్మా నీ దీవెన మాకు ఉండేటట్టు దయ చూడమ్మా అని ప్రతి ఒక్కరు మొక్కులు చెల్లించుకుంటూ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. కౌండిన్య గౌడ సంఘం నిర్వాహకులు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తమ బంధువులు ఊరేగింపు మరియు కుంకుమార్చన తిలికించడానికి తండోపతండాలుగా వచ్చి అమ్మవారి యొక్క ఆశీర్వాదం పొంది గౌడ సంఘం వారు ఏర్పాటు చేసిన భోజనాలను స్వీకరించడం జరిగింది. అమ్మవారి ఊరేగింపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గాని జరగకుండా స్థానిక రెవిన్యూ సిబ్బంది పోలీసులు స్థానిక యువకులు సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరు వారి అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్'స్టేట్ కన్వీనర్ షేక్ మహబూబ్




**రామచంద్రపురం (ప్రజాజ్యోతి)ః**

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా, హట్టహాసంగా నిర్వహించబడ్డాయి. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం వద్ద పండుగ వాతావరణాన్ని తలపించింది. పట్టణం అంతటా ఎమ్మెల్యే ఫ్లెక్సీలు, బ్యానర్లు అలంకరించగా, కార్యకర్తలు, అభిమానుల సందడి నెలకొంది. సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్'స్టేట్ కన్వీనర్ షేక్ మహబూబ్ ఎమ్మెల్యే గారికి శాలువ కప్పి పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందన

**నిధుల దుర్వినియోగంపై విచారణ చేసిన డీఎల్పీఓ అనిత**

**కొండాపూర్ ప్రజా జ్యోతి :**

మునిదేవునిపల్లి గ్రామపంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగిందంటూ గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం ఈ నెల 11న ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. గ్రామంలో పీర్లబాయి రిపేర్ పేరిట రూ. 7.25 లక్షలు పనులు చేయకుండానే డ్రా చేశారన్న ఆరోపణలపై మంగళవారం డీఎల్పీఓ అనిత, ఎంపీడీవో వేణుగోపాల్ గ్రామపంచాయతీకి చేరుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరిగాయా లేదా అన్నదానిపై ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలనకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ అనిత మాట్లాడుతూ, రికార్డులను పరిశీలించి పూర్తి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందజేస్తామని తెలిపారు.


ప్రజాజ్యోతి

11 Apr 2026 - Page 6

**పనిచేయకుండానే 7,00,000/- పంచాయతీ డబ్బులు విత్డ్రా**

-మునిదేవుని పల్లి పంచాయతీలో గ్రామంలో సంఘటన

-సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి ముందస్తుగా డ్రా

-అవినీతి పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



## జనగణన ప్రక్రియకు ఎన్యుమరేటర్ల పాత్ర కీలకం

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21 :**




జనగణన ప్రక్రియకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సెన్సెస్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఫీల్డ్ సిబ్బందికి జనగణన ప్రక్రియ నియమాలు బాధ్యతలపై అవగాహన కల్పించడం డేటా సేకరణను సక్రమంగా నిర్వహించడం దీని లక్ష్యంగా పేర్కొన్నారు. జనగణనలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని 34 పాయింట్లను జాగ్రత్తగా అధ్యయనం చేయాలని కలెక్టర్ సూచించారు. సందేహాలుంటే అడగాలని ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర పట్టికలు లేకుండా,ఇష్టానుసారంగా చికెన్ అమ్మకాలు

**- వినియోగదారులకు ఇబ్బందులు**




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**
శివ్వంపేట మండల కేంద్రంలోని పలు కోళ్ల మాంసం దుకాణాల్లో ధర పట్టికలు ప్రదర్శించకుండా చికెన్ అమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి దుకాణంలో రోజువారీ ధరలను స్పష్టంగా చూపించే విధంగా రేట్ బోర్డు ఏర్పాటు చేయాలి.అయితే చాలా చోట్ల ఈ నియమాలను పాటించకపోవడం గమనార్హం.ధర పట్టికలు లేకపోవడంతో వినియోగదారులు ఒకే రోజులో ఒకే ప్రాంతంలో వేర్వేరు ధరలకు చికెన్ కొనుగోలు చేయాల్సి వస్తోంది.కొంతమంది వ్యాపారులు తమ ఇష్టానుసారం ధరలు చెప్పి అమ్మకాలు జరుపుతున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని వల్ల సాధారణ ప్రజలు మోసపోతున్నారని స్థానికులు అన్నారు,ఇక అధికారుల తనిఖీలు కూడా సరిగా లేకపోవడంతో ఈ పరిస్థితి కొనసాగుతుందని స్థానికులు విమర్శిస్తున్నారు.ఆహార భద్రతా అధికారులు,మండల అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి,ధర పట్టికలు ప్రదర్శించని దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ధరల్లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటే వినియోగదారులకు న్యాయం జరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పై విషయం పై కార్యదర్శిని వివరణ కోరగా,, ధర పట్టికలు లేని దుకాణాలపై,అధిక ధరలకు విక్రయించి దుకాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తెలంగాణలో పారదర్శక జనగననే లక్ష్యంగా పటిష్ట చర్యలు

**-తెలంగాణలో జనాభా లెక్కల ప్రక్రియపై చురుకుగా పర్యవేక్షణ**

**-రాష్ట్ర సెన్సస్ (జనగణన) డైరెక్టర్ భారతి హోళికేరి**



**మెదక్ (ప్రజాజ్యోతి )ఏప్రిల్ 21 :**
చేగుంట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఎన్యుమరేటర్ల కు ,సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనగణన డైరెక్టర్ భారతి హోళీ కేరి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన మొదటి విడత మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించ డం జరుగుతుంద ని, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసామన్నారు. ఎన్యుమరే టర్ల ,సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి 33 రకాల ప్రశ్నలకు సమాధానా లు రాబట్టాలని తెలిపారు. పకడ్బందీగా జన గణన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్, అధికారులు పాల్గొన్నారు.



# రైతులుసేంద్రియవ్యవసాయంవైపుమొగ్గుచూపాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21:**
రైతులు సాంప్రదాయ పంటల నుండి లాభసాటి కూరగాయల సాగు వైపు మల్లడం ద్వారా ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.టేక్మాల్ మండలం చంద్రు తండాలో కలెక్టర్ మంగళవారం పర్యటించారు . 256 మంది రైతులు పండిస్తున్న లాభసాటి కూరగాయల సాగును పరిశీలించి. రైతులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తారని రైతే దేశానికి వెన్నుముక అనే నినాదానికి నిదర్శనంగా చంద్రుతండా నిలుస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ లాభసాటి కూరగాయల పెంపకంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ సేంద్రీయ ఎరువులతో పెంచడంతోపాటు, తోటలు కూడా ఎంతో ఆరోగ్యవంతంగా పెరగడం నాణ్యతగల కూరగాయలు రైతులే స్వయంగా మార్కెట్ కు తీసుకుని వెళ్లి వ్యాపారం నిర్వహించుకుని లాభాలు పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రూపంలో స్ప్రింక్లర్స్ అందించడం జరిగిందని అదేవిధంగా వ్యవసాయ అధికారులు రైతులకు కూరగాయల సాగుకు సంబంధించిన మెళుకువలు అందించడం ద్వారా ఆర్థిక చేయూత కలుగుతుందనిఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు వేస్తూ, సంప్రదాయ మూస పద్ధతులకు స్వస్తి పలుకుతున్న రైతులు ఇప్పుడు లాభాల బాట పడుతున్నారని,ఎంతోమంది రైతులు సాగును లాభసాటి వ్యాపారంగా మలుచుకుంటున్నారని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంటలను పండించే విధంగా అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచి స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**- రైతు రక్షణ సమితి డిమాండ్**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**రాష్ట్రంలో యాసంగి పంట వరి కొనుగోలు కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,పండించిన వరి ధాన్యం దళారుల చేతుల్లోకి వెళ్లకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన సూచించారు.రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన ధాన్యం నష్టపోకుండా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు ఇచ్చిన ధాన్యానికి నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతుల పక్షాన జిల్లా రైతు సంఘం తరపున మరోసారి రాష్ట్ర ప్రభుత్వం అక్క మొల్ల మైసయ్య యాదవ్ కోరారు.

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణం

**మహిళల బోనాల ఊరేగింపుతో పట్టణంలో సందడి**





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21:**తూప్రాన్ పట్టణంలో భక్తి, సంప్రదాయం, సంబరాల సందడి నడుమ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు మరియు కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈ జాతర మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది.శ్రీరేణుకఎల్లమ్మఆలయంలోగౌడసంఘంఆధ్వర్యంలోఅమ్మవారి కళ్యాణంఅంగరంగవైభవంగా,మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్లు మధ్య ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.మహిళలు బోనం కుండలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు.శివాసత్తుల విన్యాసాలు, జోగిని బంగారు బోనం కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.దీప, ధూప నైవేద్యాలతో అమ్మవారిని పూజించి, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.జమదగ్ని మహర్షి -- రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజని రవీందర్ గౌడ్, కౌన్సిలర్లు మరియు పలువురు ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బొంది రజని రవీందర్ గౌడ్,కౌన్సిలర్ రామునిగారి స్వప్న నాగరాజు గౌడ్, బొడ్డు జ్యోష్న వేణు, దుర్గం సబితా నాగేష్, జైపాల్ నాయక్, చెలిమల రాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము అధ్యక్షులు రామకిష్టయ్య చిన్నలింగ్ రాములు సి ఆర్ జానకిరామ్ గౌడ్ ఎస్ రాములు బిక్షపతి నాగరాజు శ్రీనివాస్,గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శివ్వంపేటలో విషాదం

## మిస్సైన మహిళ చెరువులో శవమై తేలింది



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**
శివ్వంపేట మండల కేంద్రంలో మిస్సైన మహిళ నేడు చెరువులో మృతదేహంగా కనిపించడం స్థానికంగా విషాదాన్ని కలిగించింది.మండల కేంద్రానికి చెందిన దర్జీ విట్టల్ మూడవ కుమార్తె నాగరాణి గత కొన్ని రోజులుగా మానసిక స్థితి సరిగా లేక గ్రామంలో తిరుగుతూ ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు.నిన్న నుంచి ఆమె కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై మధుకర్ రెడ్డి దర్యాప్తు ప్రారంభించారు.శోధనలో భాగంగా చెరువు కట్టపై ఆమెకు చెందిన మొబైల్ ఫోన్ లభించినట్లు పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో నేడు చెరువులో నాగరాణి మృతదేహం తేలుతూ కనిపించడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి.

# విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**టేక్మాల్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21:** విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రెండవ రోజు టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఎంపీడీవో రియాజుద్దీన్, ఎంఈఓ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని స్టోర్ గది, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను సృజనాత్మకతలను వెలికి తీయడం మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు వివిధ సబ్జెక్టులలో జ్ఞానాన్ని మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని పరీక్షించడం కోసం క్విజ్ పోటీలు, బాలల హక్కుల, కార్యక్రమాలు ,విద్య ఆరోగ్యంపై అవగాహన వీధి నాటకాలు, సామాజిక న్యాయం, విద్య మరియు పర్యావరణం ఆంగ్లంలో మరియు తెలుగులో చర్చ ప్రసంగాలు సామాజిక న్యాయ ప్రకృతి మరియు సంస్కృతి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణ పై డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజుద్దీన్, పంచాయితీ సెక్రెటరీ రాకేష్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టకు నాయకులకు ఆహ్వానం అందజేసిన గౌడ సంఘం సభ్యులు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**
శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి గౌడ సంఘం సభ్యులు రమేష్ గౌడ్,వీరస్వామి గౌడ్,స్థానిక సర్పంచ్ కందేగారి అంజనేయులు,కాంగ్రెస్ నాయకులు గంగాధర్,అల్లం నరసింహులు,అంజి,మహేష్,తో కలిసి ఆహ్వాన పత్రికను గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డికి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కు అందజేశారు,ఈ కార్యక్రమం ఈ నెల 24-04-2026 నుండి 28-04-2026 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పూజలు,హోమాలు,కళాకారులతో ప్రత్యేక అమ్మవారి నృత్యాలు నిర్వహించబడతాయని తెలిపారు.ఈ సందర్భంగా గౌడ సంఘంసభ్యులు మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి,శాంతి,సౌభాగ్యాల కోసం ఈ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి ఆహ్వానితులేనని,పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ వేడుకలను గ్రామ ప్రజల సహకారంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి

## - తెలంగాణ రాష్ట్ర జన గణన డైరెక్టర్ భారతి హోలీకెరీ





**మెదక్ (ప్రతినిధి) ప్రజాజ్యోతి ఏప్రిల్ 21 :**
జనగణన – 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జనగణ డైరెక్టర్ భారతి హోలీకెరీ అన్నారు.మంగళవారం మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జనగణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరే టర్లకు జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు.ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లా లని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జిల్లా ప్రతిమా సింగ్ , మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సేవా కార్యక్రమం

## -మల్కాపూర్‌లో ప్రజల కోసం చలివేంద్రం ప్రారంభం

## -తూప్రాన్ ఎంపీడీవో సతీష్, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 21:**
తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ప్రజలకు ఉపశమనం కలిగించే మంచి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది.ఈ చలివేంద్రాన్ని తూప్రాన్ ఎంపీడీవో సతీష్, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ మంచినీటి సౌకర్యాన్ని గ్రామస్తులు మరియు బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కల్పన, ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, పిట్ల వేణు, మన్నె తిరుపతి, సరితా పరమేష్, రేఖా నాగరాజ్ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడి టీచర్లు లావణ్య, స్వర్ణలత, ఐకెపి వివో ఏ సంతోష, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, ఆశ వర్కర్ ఇందిరా, గోపాలమిత్ర అశోక్, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం. రాష్ట్ర రైతులకు భరోసా.

**కింద ఎకరానికి రూ.6,000 చొప్పున**

**మొదటి విడతలో దాదాపు 70 లక్షల రైతులకు అందిన రైతు భరోసా**

కల్వ ర్. 21.ఏప్రిల్. ప్రజా జ్యోతి :

తెలంగాణ రాష్ట్ర రైతులకు ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేశారు చెప్పినట్టు విధంగానే రెండో విడత కూడా విడుదల దాదాపు 40 లక్షలకు మంది రైతులకు ప్రతి ఒక్క రైతు లక్షాధికారిగా ఎదగాలని కోరిక. (ప్రతి సీజన్‌కు) పెట్టుబడి సాయం అందిస్తోంది. మార్చి 2026లో తొలి విడతలో రూ.9,000 కోట్లు 70 లక్షల మంది రైతులకు విడుదల చేసి, ఏప్రిల్ 19, 2026న రెండో విడతలో రూ.5,653 కోట్లు 45 లక్షలమందికిజమచేశారు.రైతులధీమా(సంక్షిప్తంగా)సానుకూలం: పథకం అమలు తర్వాత ఆర్థిక భరోసా పెరిగి, సాగుకు నమ్మకం కలిగిందని ప్రభుత్వం పేర్కొంటోంది. "రైతు రాజు" నినాదంతో మద్దతు ధరలు, రుణమాఫీలు కలిపి లాభం చెప్పుకుంటున్నారు.ప్రతికూలం: విడుదలలో ఆలస్యం (ఎన్నికలు, ఆర్థిక సమస్యలు), ఎకరానికి రూ.15,000 హామీకి బదులు రూ.12,000/6,000 మాత్రమే ఇవ్వడం మీద అసంతృప్తి. దరఖాస్తు డోర్, కోతల భయం, అప్పుల ఒత్తిడితో "భరోసా ఏది?" అని అనుమానాలు వ్యక్తం. చాలా మంది రైతులు ఆత్మహత్యలు, నష్టాలు ఫలితంగా ఆందోళన.మొత్తంగా, పంపిణీ జరిగినా వాయిదాలు, మొత్తం తగ్గడం మీద రైతుల్లో మిశ్రమ ధీమా (ఎక్కువగా అసంతృప్తి).?రైతు భరోసా పథకం అర్హతలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.12,000 (రెండు విడతల్లో, ప్రతి సీజన్‌కు రూ.6,000) పెట్టుబడి సాయం అందిస్తారు.ప్రధాన అర్హతలు:తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతు అయి ఉండాలి.కనీస వయస్సు 18 ఏళ్లు (కొన్ని మార్గదర్శకాల్లో 18-59 ఏళ్ల మధ్య చిన్న/సన్నకారు రైతులు).దరఖాస్తుదారుడి పేరు మీద వ్యవసాయ యోగ్యమైన భూమి ఉండాలి.ఆ భూమి ధరణి (భూభారతి) పోర్టల్‌లో నమోదై ఉండాలి.=శీఖీ= (రికగ్నిషన్ అఫ్ ఫారెస్ట్ రైట్స్ ) పట్టాదారులు కూడా అర్హులు.అన్ని ఎకరాలకు సాయం అందుతుంది; భూమి సాగు చేసినా చేయకపోయినా (కొత్త మార్గదర్శకాల ప్రకారం).అర్హత లేని వారు: భూమి పేరు మీద లేకుండా లేదా ధరణిలో నమోదు లేకుండా ఉంటే అసంభవం.దరఖాస్తు ప్రక్రియపథకం ప్రధానంగా ఆటోమేటిక్గా ధరణి డేటా ఆధారంగా అమలు అవుతుంది. కొత్తవారికి/సవరణలకు దరఖాస్తు చేసుకోవాలి (మార్చి 2026లో కొత్త దరఖాస్తులు ప్రారంభం).దశలు:ధరణి పోర్టల్ చెక్: ముందుగా భూభారతి .తెలంగాణ .గవర్నమెంట్ .ఇఅలో మీ భూమి వివరాలు సరిగ్గా ఉన్నాయో తనిఖీ చేయండి.దరఖాస్తు ఫారం పొందండి: మండల వ్యవసాయ విస్తృతి అధికారి (అగ్రికల్చరల్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ ) లేదా క్లస్టర్ అధికారి వద్ద లేదా గ్రామ పంచాయతీ నుండి సేకరించండి.వివరాలు నింపండి:రైతు పేరు, మొబైల్ నంబర్ (తప్పనిసరి), ఆధార్, భూమి వివరాలు.అవసర పత్రాలు జత చేయండి:పట్టా బుక్ కాపీ.బ్యాంకు ఖాతా పుస్తకం (జీరాక్స్).ఆధార్ కార్డు. పట్టా (అవసరమైతే).సమర్పణ: మండల వ్యవసాయ అధికారికి సమర్పించండి. వారు పరిశీలించి జిల్లా స్థాయికి సిఫారసు చేస్తారు.స్థితి తెలుసుకోవడం: ధరణి పోర్టల్ లేదా రైతు భరోసా పోర్టల్ (అధికారికమైతే)లో ట్రాక్ చేయవచ్చు.గమనిక: డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది. సమస్యలు ఉంటే స్థానిక వ్యవసాయ శాఖకు వెళ్లండి. తాజా మార్గదర్శకాలకు తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ లేదా ధరణి సైట్ చూడండి.?రైతు భరోసా పథకం సాయం ఎలా అందుతుంది.తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ.12,000 పెట్టుబడి సాయం అందుతుంది. ఇది రెండు విడతలుగా (ఖరీఫ్, రబీ పంటల సీజన్లకు) ప్రతి సీజన్‌కు రూ.6,000 చొప్పున విడుదల చేస్తారు.సాయం పంపిణీ ప్రక్రియ (స్టెప్-బై-స్టెప్):అర్హత ధృవీకరణ: ధరణి (భూభారతి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ భూమి ఆధారంగా ఆటోమేటిక్‌గా రైతుల జాబితా తయారవుతుంది.విడుదల ఎప్పుడు:ఖరీఫ్ సీజన్ (ఖరీఫ్ పంటల ముందు, సాధారణంగా జూన్-జూలైలో).రబీ సీజన్ (రబీ పంటలముందు,సాధారణంగాఅక్టోబర్‌నవంబర్‌లో).ఉదాహరణ: 2026 మార్చిలో తొలి విడత (రూ.9,000 కోట్లు), ఏప్రిల్ 19న రెండో విడత (రూ.5,563 కోట్లు).జమ చేయడం: సాయం మొత్తం నేరుగా రైతు బ్యాంకు ఖాతాల్లో డబట్ (డైరెక్ట్ బెనిఫిట్




ట్రాన్స్‌ఫర్) ద్వారా జమ అవుతుంది. ఆధార్, బ్యాంకు వివరాలు లింక్ అవ్వాలి.అన్ని ఎకరాలకు: ఎన్ని ఎకరాల భూమి ఉంటే అన్నింటికీ సాయం వర్తిస్తుంది (సాగు చేసినా చేయకపోయినా).గమనికలు:కౌలు రైతులకు: ప్రస్తుతం ప్రధానంగా పట్టాదారులకు మాత్రమే; కొన్ని ప్రకటనల్లో 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో కౌలుకు సాయం పరిగణనలో ఉంది.స్థితి తెలుసుకోవడానికి: ధరణి పోర్టల్ లేదా స్థానిక వ్యవసాయ అధికారిని సంప్రదించండి.సమస్యలు: ఖాతా వివరాలు సరిపోకపోతే లేదా ధరణి డేటాలో తప్పులు ఉంటే జమ కాకపోవచ్చు -- స్థానిక అధికారుల వద్ద సవరించండి.?రైతు సేవా కేంద్రాలు (రైతు సేవ కేంద్రాస్ ) దగ్గర తీసుకెళ్లాల్సిన డాక్యుమెంట్లురైతు భరోసా పథకం సంబంధిత సమస్యలు, దరఖాస్తు సవరణలు, స్థితి తనిఖీల కోసం లిరైతు సేవా కేంద్రాలు (గ్రామ/మండల స్థాయి వ్యవసాయ సేవా కేంద్రాలు)లికు వెళ్లాలి. ఈ కేంద్రాల్లో వ్యవసాయ అధికారులు (ఏవో , మండల్ డెవలప్మెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్. ) సహాయం చేస్తారు. క్రింది తప్పనిసరి డాక్యుమెంట్లు (ఒరిజినల్ ం ఫోటాకాపీలు) తీసుకెళ్లండి:ప్రధాన డాక్యుమెంట్లు:ఆధార్ కార్డు (రైతు/అధికారి రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరి).పట్టాదారు పాస్‌బుక్ (ధరణి నమోదు భూమి వివరాలతో, సర్వే నంబర్లు).బ్యాంకు పాస్‌బుక్ (ఖాతా నంబర్, ×ఖీూజ, ఆధార్ లింక్ చేసినది).రైతు భరోసా దరఖాస్తు ఫారం (కేంద్రం నుండి పొందుకోవచ్చు, లేదా ఆన్‌లైన్ డౌన్‌లోడ్).పాస్‌పోర్టు సైజు ఫోటోలు (2-3).భూమి డీటెయిల్స్ (ధరణి ప్రింట్‌అవుట్, సర్వే నంబర్లు, ఎకరాలు).అదనపు డాక్యుమెంట్లు (సమస్య ప్రకారం):=శీఖీ= పట్టా (ఫారెస్ట్ రైట్స్ కింద ఉంటే).కౌలు ఒప్పందం (కౌలు రైతులకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అర్హత చూడాలి).ఆధార్ లింక్ సర్టిఫికెట్ (బ్యాంకు నుండి, డబ్బు జమ కాకపోతే).చిట్కాలు:మొబైల్ నంబర్ తప్పనిసరి (ాబీూ అప్‌డేట్స్ కోసం).సమస్యలు: డేటా తప్పులు, ఖాతా లింకింగ్ -- కేంద్రంలో స్పాట్ సవరణ చేయవచ్చు.కేంద్రాలు గ్రామ పంచాయతీ/మండల వ్యవసాయ శాఖలో ఉంటాయి. స్థానిక ఏవో ని సంప్రదించండి!?రైతు సేవా కేంద్రాల్లో రైతు భరోసా దరఖాస్తు ప్రక్రియతెలంగాణలో రైతు సేవా కేంద్రాలు (రైతు వేదికలు/ప్రజా పాలన కేంద్రాలు) గ్రామ/మండల స్థాయిలో ఉంటాయి. ఇక్కడే కొత్త రైతులు (పట్టా పొందినవారు) లేదా సమస్యలు ఉన్నవారు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం (ఏప్రిల్ 2026 నాటికి) ఫిబ్రవరి 28, 2026 లోపు పట్టా పొందిన కొత్త రైతులకు అవకాశం ఉంది.దశలు (స్టెప్-బై-స్టెప్):కేంద్రానికి వెళ్లండి: స్థానిక రైతు సేవా కేంద్రం, వ్యవసాయ విస్తృతి అధికారి (ఏవో ) లేదా క్లస్టర్ అధికారి వద్ద సమర్థించండి.ఫారం పొందండి:కేంద్రం నుండి రైతు భరోసా దరఖాస్తు ఫారం (ఫ్రీగా ఇస్తారు).లేదా ఇంటర్నెట్ నుండి రైతుభరోసా .తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ డౌన్‌లోడ్ చేయవచ్చు.ఫారం నింపండి:రైతు పేరు, ఆధార్, మొబైల్ నంబర్ (తప్పనిసరి), భూమి వివరాలు (సర్వే నంబర్, ఎకరాలు), బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయండి.పత్రాలు జత చేయండి: క్రింది డాక్యుమెంట్లు (ఒరిజినల్ం జెరాక్స్) సమర్పించండి:సమర్పణ పరిశీలన:ఫారం ం పత్రాలు ాూజుూ/క్లస్టర్ అధికారికి ఇవ్వండి. వారు ధరణి డేటాతో వెరిఫై చేసి జిల్లా స్థాయికి సిఫార్సు చేస్తారు.స్థితి ట్రాక్:రైతుభరోసా .తెలంగాణ .గవర్నమెంట్ .ఇఅలో ఆధార్/మొబైల్‌తో లాగిన్ చేసి చెక్ చేయండి.సమ్స్ అప్‌డేట్స్ వస్తాయి.గమనిక: ఆన్‌లైన్ దరఖాస్తు ప్రస్తుతం అందుబాటులో లేదు -- ఆఫ్‌లైన్ మాత్రమే. డబ్బు తర్వాతి విడతలో (ఖరీఫ్/రబీ) జమ అవుతుంది. సమస్యలు ఉంటే మండల వ్యవసాయ అధికారి (ఎం డి ఏ ఓ )ను కలవండి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా రైతు భరోసా రైతు భీమా.సబ్సిడీ పరికరంలో సబ్సిడీ విత్తనములు రకరకాల అవసర నిమిత్తం ప్రతి ఒక్క రైతు స్థానిక వ్యవసాయ అధికారులనుసంప్రదించితమసమస్యలనుపరిష్కారించుకోగలరు.

## గులాబీమయమైన సంగారెడ్డి: ఘనంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా, హట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే సంగారెడ్డి పట్టణం గులాబీ మయంగా మారింది. ముఖ్యంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని ప్రధాన కూడళ్లన్నీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఫ్లెక్సీలు, భారీ బ్యానర్లతో నిండిపోయాయి.?గజమాలలతో ఘన స్వాగతం ?మండలాల వారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తమ ప్రియతమ నాయకుడికి అపూర్వ స్వాగతం పలికారు. భారీ క్రేన్ల సహాయంతో గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణుల కేరింతల మధ్య ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భారీ కేక్‌ను కట్ చేశారు.?సేవా కార్యక్రమాలతో ఆదర్శం ?కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఈ పుట్టినరోజున సేవా భావాన్ని చాటుకున్నారు.?13వ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.? పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని సేవా దృక్పథాన్ని చాటారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ముగ్ధుడినయ్యానని తెలిపారు. ప్రత్యక్షంగా వచ్చి కలిసిన వారికి మరియు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## పిల్లల భవిష్యత్తుకు ప్రీ ప్రైమరీ విద్య పునాది

**మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునిత, వైస్ చైర్ పర్సన్ డా "అల్లం రమ**

కేసముద్రం,ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలేజ్ కేసముద్రం గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్లో మంగళవారం ఘనంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత-వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైందని, అందులోనూ ప్రీ ప్రైమరీ విద్య అనేది పిల్లల- ఉజ్వల భవిష్యత్తుకు మొదటి మెట్టని అన్నారు.గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న చిన్నారులకు మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ చేతుల మీదుగా పట్టాలను అందజేశారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.పిల్లల ప్రతిభను ప్రత్యేకంగా వీక్షించి అభినందించారు.